# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన

కుత్బుల్లాపూర్,డిసెంబర్19: గడిచిన తొమ్మిదిన్నర ఏండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలనను అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఎన్నికల కోడ్‌లో భాగంగా ఇంతకుముందే మంజూరైన షాదీముబారక్, కల్యాణలక్ష్మి నియోజకవర్గంలోని 50 మంది లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నీ సంక్షేమ పథకాలను పకడ్బందీగా చేపట్టి అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంపత్ మాధవరెడ్డి, కస్తూరి బాలరాజుతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి హ్యాట్రిక్‌తో విజయం సాధించిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



పేట్ బషీరాబాద్‌లోని తన నివాసంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు శుభాకాంక్షలు



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు బొకే అందజేస్తున్న దళిత సంఘం నేతలు

బాలానగర్, డిసెంబర్ 19 : తెలంగాణ తొలి దళిత స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన గడ్డం ప్రసాద్‌కుమార్‌కు గ్రేటర్ హైదరాబాద్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నగరంలో ఆయనను కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రేట్ హైదరాబాద్ ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కంది సాయికుమార్, జక్కుల అశోక్, శ్రీనివాస్, గుండె శివరా, సదా మహేష్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న గొట్టిముక్కల పాండురంగారావు

బాలానగర్, డిసెంబర్ 19 : సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు సినీ నిర్మాత పట్టభద్రుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు గొట్టిముక్కల పాండురంగారావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం నగరంలో ఆయనను కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలన చిత్ర రంగానికి ప్రభుత్వం తరుపున సహకారం అందించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిల్మ్‌చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సునీల్ నారాంగ్, కార్యదర్శి అనుపమ్‌రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిల్‌రాజు, కార్యదర్శి దామోదర ప్రసాద్, తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షుడు పులి అమృత్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ కార్యదర్శి ప్రసన్న కుమార్, దర్శకులు కే రాఘవేంద్రరావు, సినీ నిర్మాతలు దగ్గుబాటి సురేశ్, సీ. కల్యాణ్, తమ్మలపల్లి రామసత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

## అజ్మీర్ దర్గాను దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గాను మంగళవారం దర్శించుకున్నారు. దర్గాను దర్శించుకున్న వారిలో కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, జూపల్లి సత్యనారాయణ, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్, దొడ్ల వెంకటేశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు బాబురావు, రంగారావు, మైనార్టీ నాయకులు ఎండీ గౌస్, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, ఎండీ నసీర్, రవీందర్‌రెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

– బాలానగర్, డిసెంబర్ 19

## సకాలంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం..

దుండిగల్,డిసెంబర్19: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ హామీ ఇచ్చారు. మంగళవారం అధికారులతో కలిసి పలు వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీరుడి గణేశ్, ఉట్ల శ్రీహరి, నాగారం జీతయ్య, పరమేశ్, సాయిలు, క్రిష్ణ, బాలయ్య, మహేశ్, నర్సింగ్‌రావు, శ్రీను, ప్రేమయ్య, నరేశ్, సత్తయ్య, పెంటయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.



వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ

# కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

కుత్బుల్లాపూర్,డిసెంబర్19: కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అక్రమ నిర్మాణాలపై కొరడ ఝులిపించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారులు, డిమాలేషన్ స్క్వాడ్ బృందంతో కలిసి అక్రమంగా చేపడుతున్న పలు నిర్మాణాలను కూల్చివేశారు. సుభాష్‌నగర్ ఫేస్–1, వుడ్స్ లేఅవుట్, మహానగర్ ఎస్టేట్ ప్రాంతాల్లో ప్రారంభ దశలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారి సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలను చేపట్టరాదని, అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్మాణాలపై ఆన్‌లైన్‌తో పాటు లిఖిత పూర్వకంగా తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, దీనికి తోడు స్పెషల్ స్క్వాడ్ బృందంతో కలిసి అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను గుర్తించి వాటిని కూల్చివేస్తున్నట్లు తెలిపారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది



కొంపల్లిలో పుట్‌పాత్‌ను ఆక్రమించి ఏర్పాటు చేసిన పలు దుకాణ సముదాయాలను తొలగించాలని సూచిస్తున్న అల్వాల్ ట్రాఫిక్ సీఐ డి.నాగేశ్వర్‌రావు

**● పుట్‌పాత్ ఆక్రమణలపై చర్యలు తప్పవు..**

వాహనదారులకు, పాదచారులకు ఎలాంటి అసౌకర్యం కలగనివ్వకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకోవడంలో భాగంగా రద్దీ ప్రాంతాల్లో పుట్‌పాత్ ఆక్రమణలు చేస్తే చర్యలు తప్పవని అల్వాల్ ట్రాఫిక్ సీఐ డి.నాగేశ్వర్‌రావు హెచ్చరించారు. మంగళవారం కొంపల్లిలోని పలు దుకాణాలు, ఇతర వ్యాపారసముదాయాల నిర్వాహకులను హెచ్చరికలు జారీ చేసి త్వరితగతిన తమ వ్యాపారాలను మరోచోటుకు మార్చుకోవాలని సూచించారు. సుచిత్ర నుంచి కొంపల్లి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులతో పాటు ఫ్లైఓవర్ల నిర్మాణంతో నిత్యం వందలాది సంఖ్యలో వచ్చిపోయే జాతీయ రహదారి–44పై ఎలాంటి అవాంతరాలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీంతో పాటు విచ్చలవిడిగా బహుళ అంతస్తుల నిర్మాణ సమయంలో టిప్పర్లు సమయపాలన లేకుండా రోడ్లపైకి రావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయాలు కలుగుతున్నదని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో అలాంటి వాటిపై ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి, తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**ఆక్రమణల తొలగింపు**

జగద్గిరిగుట్ట,డిసెంబర్18 : జగద్గిరిగుట్ట రాజీవ్‌గృహకల్ప సమీపంలో రహదారిపై ఆక్రమణలు రెవెన్యూ అధికారులు మంగళవారం తొలగింపు చేపట్టారు. కాలనీకి వెళ్లే ప్రధానరహదారిపై దుకాణాలు, చిన్నగదులు నిర్మించారు. రెవెన్యూ సిబ్బంది తొలగించేందుకు రాగా అక్కడివారు అడ్డుకునేందుకు యత్నించారు. పోలీసుల సహకారంతో జేసీబీ యంత్రం ఉపయోగించి దుకాణాల ముందున్న రేకులు, దిమ్మెలు తొలగించారు.

## వేర్వేరు ఘటనల్లో విద్యుత్‌షాక్‌కు గురై వ్యక్తి మృతి, ఒకరికి తీవ్రగాయాలు

దుండిగల్,డిసెంబర్19: వేర్వేరు ఘటనలో జరిగిన విద్యుత్‌షాక్‌తో ఓ వ్యక్తి మృతి చెందగా, మరో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మంగళవారం బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లా పోలకల్లు ప్రాంతానికి చెందిన గోరంట్ల చాకలి(30) తన భార్యతో కలిసి నిజాంపేట్ ఇందిరమ్మకాలనీ ఫేస్–1లో నివాసం ఉంటూ టైల్స్ పనులు చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాడు. మంగళవారం నిజాంపేట్‌లోని శ్రీనివాస్‌నగర్‌లో 53వ బ్లాక్ 23వ ప్లాట్ పై అంతస్తులో నివాసం ఉండే అశోక్ అనే వ్యక్తి తన ప్లాట్‌లోని బాల్కానీ నీళ్లు బయటకు వెళ్లకపోవడంతో గోరంట్లను మరమ్మతుల కోసం తీసుకెళ్లాడు. బాల్కానీ నీళ్లు బయటకు వెళ్లే పైపు బయటకు ఓపెన్ చేసి ఉండడంతో పాటు దాని ముందటే విద్యుత్ స్తంభం కరెంటు వైర్లు ఉన్నాయి. ఇది గమనించకుండా పైపులో రాడ్డుతో చెత్తను తీసేందుకు ప్రయత్నం చేస్తుండగా అకస్మాత్తుగా పైపు బయట ఉన్న విద్యుత్‌తీగలకు రాడ్డుతగలడంతో విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

**బట్టలు ఆరేస్తుండగా..**

నిజాంపేట్ కొలన్ నారాయణరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న నాగ తేజస్వీణి(31) బట్టలు ఉతికిన తర్వాత వాటిని ఆరేస్తుండగా విద్యుత్‌వైర్లపై పడ్డాయి. వాటిని ఇళ్లు తూడిచే స్టీల్‌రాడుతో తీసేప్రయత్నం చేయగా అకస్మాత్తుగా విద్యుత్‌షాక్‌కు గురై గాయాలపాలైంది. స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL**
**O.S. No. 364 OF 2018**

Between:
Anthireddygari Srinivas Reddy & others ...Plaintiffs
AND
K. Srinivas Reddy & others ...Defendants

To,
1. K. Srinivas Reddy S/o. K. Tulasi Reddy, Aged about 51 Years, Occ: Business, R/o H.No.1-70. Nizampet Village, Hyderabad-500091. ...Defendant No.1

The Plaintiffs herein filed the above suit against the Defendants before the Hon'ble Principal Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal. That the above Suit i.e., O.S. No. 364 of 2018 in this suit is posted on 26.12.2023 at 10-30 A.M. for the appearance of Defendant No.1 before the Hon'ble Principal Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal. That incase of your absence on 26.12.2023 before the above said court, the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
**M/s. S. RAVINDAR REDDY & ASSOCIATES**
Flat No.504, KSR SNR Heights, High Tension Road, Near SPG Grand, Pet-Basheerabad, Hyderabad-55.
**Mobile: 9490116454**

## వ్యాపారంలో లాభాలపేరుతో మోసం ..కేసు నమోదు

జగద్గిరిగుట్ట,డిసెంబర్18: వ్యాపారంలో భారీగా లాభాలొస్తాయని పెట్టుబడి పెట్టగా అసలుకే ఎసరు రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ వివరాలమేరకు.. ఆల్విన్‌కాలనీలో నివాసముండే కుమ్మరిభీమయ్య న్యాయవాది. వనస్థలిపురంలోఉండే అండాళ్లరమేశ్ తాను ఆయుర్వేధ ఉత్పత్తులు తయారు చేసే కంపెనీ యజమానిగా పరిచయం అయ్యాడు. అతనికి ఆన్‌లైన్, నగదుగా రూ.25లక్షలు ఇచ్చాడు. లాభాల్లో కమీషన్ ఇస్తానని చెప్పిన రమేశ్ తర్వాత స్థలాన్ని ఇస్తానన్నాడు. పలుమార్లు డబ్బులు అడగ్గా వాయిదా వేశాడు, ఎంతకూ డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో బాధితుడు భీమయ్య ఫిర్యాదు చేయగా కేసునమోదైంది.

## కబ్జా ఘటనల్లో పలువురిపై కేసు

జగద్గిరిగుట్ట,డిసెంబర్18: గాజులరామారం సమీపంలోని ప్రభుత్వ స్థలంలో కబ్జాలను ఇటీవల పోలీసుల సహకారంతో రెవెన్యూ అధికారులు తొలగించారు. పలువురు కబ్జాదారులు 60, 80 గజాలుగా మార్చి అమ్ముకున్నారు. తొలగింపుల సందర్భంగా పలువురు అధికారులను అడ్డుకున్నారు. ఈ సంఘటనలో కబ్జాదారులతోపాటు అధికారులను అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేసినట్టు సీఐ క్రాంతికుమార్‌వెల్లడించారు. నగేశ్, జయమ్మ, ప్రభాకర్, మురళి, రాము శ్యాం తోపాటు పలువురు ట్రాన్స్‌జెండర్లపై కేసు నమోదైంది.

**మరో ఘటనలో..**

గాజులరామారం డివిజన్ మిథిలానగర్ ప్రాంతంలోని ప్రైవేటు స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నించారు. జేసీబీలతో చదును చేయడం, నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించారు. దళిత సంఘం, విలేకరుల ముసుగులో కొందరు ఈ దందాకు పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో రెండు జేసీబీలు స్వాధీనం చేసుకోవడంతోపాటు 11మందిపై కేసు నమోదైంది.

## మహిళను వేధించిన కోర్టు ఉద్యోగిపై కేసు నమోదు

జగద్గిరిగుట్ట,డిసెంబర్19: విడాకుల కోసం కోర్టును ఆశ్రయించిన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కోర్టు ఉద్యోగిపై కేసు నమోదైన ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి కోర్టులో ఓ బాధితురాలు తన విడాకుల కేసు విషయంపై పలుమార్లు తిరుగుతున్నది. ఈ క్రమంలో కోర్టులో పని చేసే నరేశ్ అనే ఉద్యోగి బాధితురాలి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.